


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 70 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా బుధవారం 21 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 70 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST WED 21 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur






# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 70 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బుధవారం 21 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 70 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST WED 21 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన గమ్యస్థానం లేదు

- దావోస్ లో చంద్రబాబు టీమ్ బిజీ బిజీ
- ఒక్కసారి ఏపీకి వచ్చి చూడాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- కూటమి ప్రభుత్వ వ్యాపార వేగం కళ్లారా చూడాలని సూచన






**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను మించిన ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొ కటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రా మికవేత్తలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను, పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ఆహ్వానిం చారు. రాష్ట్రంలో తాము పాటిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను చూసిన తర్వాతే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంగళవారం సీఐఐ నిర్వహించిన "ఇండియా ఎట్ ది సెంటర్: ది జాగ్రఫీ ఆఫ్ గ్రోత్ – ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే సెషన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని,

- మిగతా 7లో...



## మీవల్లే పోలీసులపై నమ్మకం పెరిగింది..

**మహిళా కానిస్టేబుల్ జయశాంతికి మంత్రి అనిత అభినందనలు**

- విధి నిర్వహణలో చూపిన చొరవను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి
- జయశాంతి చర్య పోలీసులపై ప్రజల నమ్మకాన్ని పెంచిందన్న అనిత
- త్వరలో కలుద్దామని కానిస్టేబుల్‌కు హామీ ఇచ్చిన హోంమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**మహిళా కానిస్టేబుల్ జయశాంతిపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసలు కురిపించారు. ఆమెకు స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. విధి నిర్వహణలో లేనప్పటికీ సమాజం పట్ల

- మిగతా 7లో...



## ఫ్రాన్స్ షాంపేన్ పై 200 శాతం పన్ను.. ట్రంప్ తాజా వార్నింగ్

- అమెరికా శాంతి మండలిలో చేరబోనన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్
- తన ఆహ్వానాన్ని తిరస్కరించడంపై ట్రంప్ సీరియస్
- ఫ్రాన్స్ నుంచి అమెరికా దిగుమతి చేసుకునే షాంపేన్, వైన్ లపై భారీ సుంకాలు

- మిగతా 7లో...



## ఆ కంపెనీని కొనమంటారా, వద్దంటారా...

**ఎక్స్ యూజర్లను అభిప్రాయం అడిగిన ఎలాన్ మస్క్**

- ర్యాన్‌ఎయిర్ సీఈఓతో మాటల యుద్ధం తర్వాత మస్క్ సంచలన పోల్
- ఎయిర్‌లైన్స్‌ను కొనుగోలు చేయాలా అని ఎక్స్‌లో యూజర్ల అభిప్రాయ సేకరణ
- విమానాల్లో స్టార్‌లింక్ వైఫై ఏర్పాటుపై వివాదంతో మొదలైన గొడవ
- కొనుగోలుకు అనుకూలంగా 76 శాతానికి పైగా యూజర్ల ఓటు
- ఒకరినొకరు 'ఇడియట్' అంటూ దూషించుకున్న ఇద్దరు సీఈఓలు

- మిగతా 7లో...

## ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే

- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని

- మిగతా 7లో...



## అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన గవర్నర్..

**తమిళనాడులో మరో వివాదం**

- సీఎం స్టాలిన్ వర్సెస్ గవర్నర్ ఆర్.ఎన్.రవి
- అసెంబ్లీలో జాతీయ గీతం ఆలపించలేదని ఆరోపించిన గవర్నర్
- తాను కోరినా స్పీకర్ వినిపించుకోలేదని ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**తమిళనాడు అసెంబ్లీలో మరో వివాదం రేగింది. అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి ప్రసంగించాల్సిన గవర్నర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో జాతీయ గీతం పాడాలని కోరినా సభాపతి వినిపించుకోలేదని లోక్‌భవన్ వెల్లడించింది. దేశంలోని అన్ని శాసన సభలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాలాపన చేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని, స్టాలిన్ సర్కారు మాత్రం ఈ సంప్రదాయాన్ని బ్రేక్ చేస్తోందని పేర్కొంది. దీనికి నిరసనగా గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీ

- మిగతా 7లో...



## వైఎస్ వివేకా హత్య కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం

- ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా అని సీబీఐని ప్రశ్నించిన ధర్మాసనం
- ఎవరిని విచారించాలనుకుంటున్నారో చెప్పాలని ఆదేశం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు లో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా? అనే అంశంపై సీబీఐని సుప్రీంకోర్టు స్పష్టంగా ప్ర శ్నించింది. ఎవరిని కస్టడీలోకి తీసుకుని విచారించా లనుకుంటున్నారో, ఏయే అంశాలపై మరింత విచారణ అవసరమో వివరంగా తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం కేసు విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను

- మిగతా 7లో...

## నేల విషతుల్యమవుతోంది

- సేంద్రియ వ్యవసాయంపై సదస్సులో పాల్గొన్న నారాయణ, చిన్న జీయర్ స్వామి
- ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలన్న నారాయణ
- అత్యాశ వల్ల ప్రకృతి నాశనం అవుతోందన్న జీయర్ స్వామి



**పెన్ పవర్ డెస్క్:**నేలకొండపల్లిలోని సిద్ధార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుల మందుల అధిక వినియోగంతో నేల విషతుల్యమవుతోందని, దీని ప్రభావం

- మిగతా 7లో...

## క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారు



- సంక్రాంతి పండుగను అడ్డంపెట్టుకుని విచ్చలవిడిగా వ్యవహరించారన్న కల్యాణి
- మహిళలు బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బూతులు మాట్లాడారని ఆరోపణ
- ప్రభుత్వం ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని మండిపాటు

- మిగతా 7లో...

# పోలీస్ సిబ్బందికి యూనిఫాం పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** జగ్గంపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలోని 35 మంది పోలీస్ సిబ్బందికి జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యూనిఫాం పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం జగ్గంపేట స్టేషన్ సిబ్బందికి ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో యూనిఫాం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్, జీను మణి బాబు, ఎస్సై రఘునాథరావు, గ్రామ పెద్దల చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# భూ సమస్య లను సమగ్రంగా పరిష్కరించాలి

- ప్రజ లకు సుపరిపాలన అందించాలి
- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 20:** ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో ఒకటైన భూ పరిపాలన నిర్దేశిత అంశాలపట్ల పురోగతిని సాధిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ క్లినిక్ లు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక మ్యుటేషన్ లు, రీ సర్వే , కుల విచారణ, వెబ్ లాండ్ కొత్త మాడ్యూల్స్, సవరించిన రిజర్వ్ టైం లైన్స్ అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రెవెన్యూ క్లినిక్ లు రీ సర్వే ప్రక్రియలు భూమి సమస్యల పరిష్కారం, రికార్డుల డిజిటలైజేషన్‌కు సహాయ పడతాయన్నారు.

రెవెన్యూ క్లినిక్‌లు భూమి సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఐదు విభాగాలు సమర్థవంతంగా నిర్వహించి భూ సమస్య లను సమగ్రంగా పరిష్కరించాలన్నారు. . తహసీల్దా ర్లు, రెవెన్యూ అధికారులు పట్టాదారు పాస్‌బుక్, రీసర్వే వంటి 14 రకాల సమస్యలకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అర్జీదారుల సమస్యలను నూటికి నూరుశాతం పరిష్కరించి సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలన్నారు . మ్యుటేషన్‌కు ఆటో మ్యుటేషన్ సిస్టమ్ అమలు, రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మ్యుటేషన్ పూర్తి చేయాలన్నారు.రీ సర్వే సవరించిన టైంలైన్స్ రీ సర్వే పనులు గ్రామాల్లో పూర్తి, 2027 డిసెంబర్ కల్లా పూర్తి చేయాలన్నారు. నెలవారీ ప్రగతి నివేదికలు సమర్పించాలన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలు గ్రామ, వార్డు సచివాలయా ల్లో వివిధ దశలలో విచారణతో జారీ చేయాలన్నారు .ఇప్పుడు ఓసి కులాల వివరాలు కూడా ఇంటింటి సర్వే ద్వారా అందుబాటులో ఉన్నాయన్నారు. రీ సర్వే ప్రక్రియ కొత్త మార్గద ర్శకాలు ప్రకారం సమయ పాలనతో నిర్వహించాల న్నారు.షెడ్యూల్ ప్రకారం రీసర్వే-2026 ను నిర్వ హించాలన్నారు. గ్రౌండ్ ట్రూత్కింగ్ చేస్తున్నప్పుడు గ్రామ సర్వేయర్ సర్వే బృందంతో పాటు వీఆర్వో లు హాజరు కావాలన్నారు.

గ్రామ సర్వేయర్లు వీఆర్వో లకు రీసర్వే తప్ప మరే ఇతర పని అప్పగించ కూడదన్నారు. కార్య కలాపాలను సకాలంలో పూర్తి చేయడానికి రెవెన్యూ ఇబ్బందితో తరచుగా సమీక్షించాలన్నారు. కరెక్షన్ మాడ్యూల్స్ ద్వారా ఆధార్ మిస్ మ్యాచింగ్ అడ్రస్సు ఫోన్ నెంబరు, జెండర్, వ్యక్తిగత వివరాలు వంటి ఏడు రకాల కరెక్షన్స్ పూర్తి చేసి పట్టాదారు పాస్ పుస్తకాలను అందించాలన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత ఖాతాల డౌన్లోడ్ కు అధిక సమయం పడుతున్న నేపథ్యంలో ఆ సమయాన్ని ఉన్నతాధికారులు తగ్గిస్తారని లేదా బల్క్ డౌన్లో డ్కు ఆస్కారం కల్పిస్తారని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే. మాధవి, ఆర్డీవోలు దేవరకొండ అఖిల, పి శ్రీకర్, సర్వే ఏడి కే. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయనిధి చెక్కు లబ్ధిదారునికి అందజేత



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 20;** వైద్య ఖర్చుల రీయింబర్స్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్న మండలంలోని చెముడులంకకు చెందిన దంగేటి వెంకట రాజు భార్య సువర్ణముఖికి రూ. 1,68,087 విలువైన చెక్కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు కాగా సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి వారి చేత అర్జీ పెట్టుకునేట్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మంజూరు కావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెక్కు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ నాగిరెడ్డి సత్యానందం, నేతలు కొత్తపల్లి రాంబాబు, సిరంగుల సతీష్, అడబాల వీర్రాజు, తమ్మన ఏసు, గుండుమల్ల రాంబాబు, ఉంగరాల బాబులు, నాగిరెడ్డి రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



**గండేపల్లి , పెన్ పవర్, జనవరి 20 :** గండేపల్లి మండలంలోని గండేపల్లి, మురారి పలు గ్రామాల్లో ఆర్యవైశ్య కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు అగ్నిగుండ ప్రవేశం( ఆత్మార్పణ) చేసిన రోజు పురస్కరించుకుని గండేపల్లి, మురారి ఆర్య వైశ్య సంఘముల ఆధ్వర్యంలో మహిళలు అందరూ అమ్మవారి సామూహిక కుంకుమ పూజలు,వాసవి గాయత్రి మంత్రం పఠించి అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం సభ్యులు అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించినందుకు కూటమి ప్రభుత్వనికి ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ శ్రీ శ్రీ ఏగులమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన



భారీగా తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు

**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 20:** గండేపల్లి మండలం తాళ్లూరు 16 నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ఏగులమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం భారీ అన్నదానం ఆలయ కమిటీ నిర్వహించింది. సంక్రాంతి పండగ పురస్కరించుకుని అమ్మవారి జాతర మహోత్సవం గ్రామస్తులు నిర్వహిస్తారు. జాతరను పురస్కరించుకుని నిర్వహించే ఈ అన్నదానానికి , గ్రామ , గ్రామ ఇతరులే కాకుండా జాతీయ రహదారి కావడంతో వాహన చోదకులు కూడా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమం నీసి మాంసాలతో నిర్వహించడం విశేషం. అన్నదాన కార్యక్రమం ఆలపాటి సూర్యారావు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరగగా గ్రామ, గ్రామ ఇతరుల సహాయ సహకారాలతో నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

## జగ్గంపేట ఎస్ఐ రఘునాధరావు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్ఐ టి.రఘురాధరావు హెచ్చరించారు. మంగళవారం జగ్గంపేటలో పలు ప్రాంతాలను ఎస్ఐ రఘురాధరావు తన సిబ్బందితో పరిశీలించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిని పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. వారికి జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తామని ఎక్కడైనా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించినట్లు పట్టుపడితే వదిలిపెట్టే పరిస్థితి లేదని కేసులు పెడతామని ఎస్ఐ పేర్కొన్నారు.

# దుర్గమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు.



**కిర్లంపూడి,పెన్ పవర్, జనవరి 20:** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో వేంచేసియున్న దుర్గమ్మ తల్లి ఆలయంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మపల్లి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ధోని లక్ష్మణ్ రావు, ధోని దొరబాబు లు దుర్గమ్మ తల్లి అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంకి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ముందుగా దుర్గమ్మ తల్లి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, ఎంపీటీసీ బండారు ప్రసాద్, పైలా గోవిందు,ధోని సత్యనారాయణ,బండారు చక్రధర్, గంధం వెంకన్న, గంధం గొల్లయ్య తదితరులు పాల్గొన్నారు

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# భారీ ట్రాఫిక్ జామ్‌ను చక్కదిద్దిన మహిళా కానిస్టేబుల్

### బిడ్డను చంకనెత్తుకుని విధి నిర్వహణ ఔరా అనిపించిన జయశాంతి సేవ

### ఫోన్ చేసి అభినందించిన హోం మంత్రి అనిత

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,జనవరి 20:** కాకినాడలోని కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం ఏర్పడిన భారీ ట్రాఫిక్ జామ్‌ను విధి నిర్వహణలో లేకపోయినా, తన చిన్న బిడ్డను చంకనెత్తుకుని చక్కదిద్దిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి సేవ అందరినీ ఆకట్టుకుంది.ప్రజాసేవకు అంకిత భావంతో చేసిన ఆమె చర్యకు పలువురు ప్రశంసలు కురిపించారు.సామర్లకోట నుంచి కాకినాడ వైపు వస్తున్న ఓ లారీ సాంకేతిక లోపంతో రైల్వే గేటు వద్ద రోడ్డుమధ్యలో ఆగిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. ఈ సమయంలో అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది లేకపోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.అయితే, రంగంపేటకు చెందిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి ఆ సమయంలో విధి నిర్వహణలో లేకపోయినా, పరిస్థితిని గమనించి వెంటనే రంగంలోకి దిగారు. తన చిన్న బిడ్డను చంకనెత్తుకుని, స్వయంగా ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ వాహనాలను క్రమబద్ధీకరించారు. లారీ కారణంగా ఏర్పడిన అడ్డంకిని తొలగించేందుకు సహకరిస్తూ, వాహనదారులకు దారి చూపించారు. ఆమె చురుకైన చర్యలతో కొద్ది సమయంలోనే ట్రాఫిక్ క్రమంగా సాఫీగా మారింది.తన వ్యక్తిగత బాధ్యతలను పక్కనబెట్టి, ప్రజాసేవనే ముఖ్యంగా భావించిన జయశాంతి సేవకు అక్కడున్న వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. "బిడ్డను చంకనెత్తుకుని కూడా విధిని నిర్వర్తించిన ఈ దృశ్యం నిజంగా ఔరా అనిపించింది" అంటూ పలువురు ప్రశంసించారు.ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర హోం మంత్రి అనిత, కానిస్టేబుల్ జయశాంతికి ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం మరింత పెరిగేలా ఆమె చేసిన సేవ అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. అలాగే జయశాంతి కుటుంబ యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జయశాంతి త్వరలో హోం మంత్రిని కలుస్తానని చెప్పగా, "తప్పకుండా కలుద్దాం" అంటూ మంత్రి అనిత సానుకూలంగా స్పందించి, ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల భద్రత కోసం విధి సమయంలోనే కాకుండా,విధి సమయంలో కాకపోయినా సేవ చేయాలనే పోలీస్ ఆత్మను ప్రతిబింబించిన జయశాంతి చర్య, మహిళా పోలీసుల సేవా నిబద్ధతకు చక్కటి తార్కాణంగా నిలిచింది.






## హెల్మెట్ వేసుకుంటే జీవితానికి భద్రత..

- ప్రతీ ఒక్కరూ గుర్తించాలి
- ఎస్పీ రాహుల్ మీనా..



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 20:**జీవితం చాలా విలువైనది. అటువంటి జీవితానికి భద్రత అవసరం అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. హెల్మెట్ అవసరం అందరూ గుర్తించాలి అంటూ ఎస్పీ స్వయంగా మోటార్ సైకిల్ నడుపుతూ అవగాహనా చేశారు. అమలాపురం డిఎస్పీ కార్యాలయం నుంచి గడియార స్థంభం సెంటర్, నల్లవంతెన, ఎర్ర వంతెన, మహిపాల వీధి, హై స్కూల్ సెంటర్ మీదుగా బైక్ ర్యాలీ గడియార స్థంభం సెంటర్ కు చేరుకున్నారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని ఎస్పీ వాహన దారులను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు ఆక్సిడెంట్ లు కేవలం తలకు దెబ్బ తగలడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని రాహుల్ మీనా అన్నారు. ఆడిషనల్ ఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యత గా హెల్మెట్ ధరిస్తే ఆయా కుటుంబాలు జీవితం నందన మయం అవుతుందన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని నిబంధనలిలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ టి ఒ దేవుశెట్టి. శ్రీనివాస్, డిఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్,ఏ ఆర్ డి ఎస్పీ సుబ్బరాజు, పట్టణ సీఐ పి వీరబాబు, పట్టణ ఎస్ ఐ కిషోర్ బాబు, ట్రాఫిక్ ఎస్ ఐ యేసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం రింగ్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**రావులపాలెం పెన్ పవర్ జనవరి 20:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం పట్టణంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఊరట కలిగించేలా రింగ్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రావులపాలెం మీదుగా నిత్యం భారీ వాహన రాకపోకలతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారిందని, దీనికి శాశ్వత పరిష్కారంగా రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రింగ్ రోడ్డు పూర్తయితే పట్టణంలో వాహన రద్దీ గణనీయంగా తగ్గి, ప్రయాణికులు సులభంగా గమ్యస్థానాలకు చేరుకోగలరని పేర్కొన్నారు.

అలాగే అత్యవసర సేవలు, వాణిజ్య రవాణా మరింత వేగవంతంగా సాగేందుకు ఈ రింగ్ రోడ్డు ఎంతో

ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.స్థానిక ప్రజలు ఈ రింగ్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆకుల రామకృష్ణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మ గౌరవం విలువలకు ప్రతీక

- శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
- మహోన్నత సందేశము
- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 20:** పవిత్రమైన మాఘ శుద్ధ విదియ రోజు, ధర్మం, సత్యం, త్యాగం, ఆత్మ గౌరవం అనే విలువలకు ప్రతీకగా నిలిచిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవాన్ని స్మరించుకోవడం మనందరికీ మహాభాగ్యంగా భావిస్తున్నానని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. మంగ ళవారం స్థానిక కలెక్టరేట్ నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వ ర్యంలో కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్ప గుచ్ఛాలతో నివాళుల ర్పిస్తూ అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ అన్యాయం, అధర్మం, అహంకారం ఎదుట తలవంచకుండా, సత్యం కోసం, సమాజ గౌరవం కోసం తన ప్రాణాలనే అర్పించిన మహా నీయు రాలు శ్రీ వాసవి అమ్మ వారన్నారు. ఆమె ఆత్మార్పణ కేవలం ఒక చారిత్రక ఘటన కాదని బావి తరతరాలకు మార్గదర్శకమైన ఒక మహోన్నత సందేశమన్నారు స్త్రీ శక్తి, ధైర్యం, నైతిక విలువలకు ఆమె ప్రతీక అన్నారు.నేటి సమాజం లో ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు శ్రీ వాసవి అమ్మవారి జీవితం ఒక దిక్సూచి అన్నారు.

మాఘ శుద్ధ విదియ రోజున ముహూర్తం నిర్ణయించుకుని 102 మంది గోత్రీకులతో శ్రీ వాసవి అమ్మవారు ఆత్మర్పణ చేసి ఉన్నారన్నారు. సత్యం వైపు నిలబడటం, అన్యా యానికి వ్యతిరేకంగా శాంతియుతంగా పోరాడటం, సామాజిక సామరస్యతను కాపాడటం ఎంత ముఖ్యమో ఆమె మనకు బోధించారన్నారు

ఆర్యవైశ్య సమాజం విద్య, వ్యాపారం, సేవా కార్యక్ర మాల్లో దేశాభివృద్ధికి చేస్తున్న సేవలు ప్రశంస నీయమన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత, యువత విద్యాభివృద్ధి, సామాజిక సేవలలో చేస్తున్నకృషి శ్రీ వాసవి అమ్మవారి ఆశయాలకు అద్దం పడుతోందన్నారు. జిల్లా పరిపాలన తరపున, సమాజ అభివృద్ధికి తోడ్పడే ప్రతి మంచి ప్రయత్నానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామన్నారు సత్యం, ధర్మం, సేవ అనే విలువలను రోజువారీ జీవితంలో ఆచరించి నప్పుడే ఈ ఆత్మార్పణ దినోత్సవానికి నిజమైన అర్థం ఉంటుం దన్నారు.ఈ పవిత్ర దినాన, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కృపతో కోన సీమ జిల్లా సుఖసంతోషాలఎ తో, శాంతి సమృద్ధులతో వికసించాలని, ప్రతి కుటుంబం విద్య, ఆరోగ్యం, ఐశ్వర్యంతో అభివృద్ధి చెం దాలని ఆకాంక్షించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ ప్రసంగిస్తూ అన్యాయానికి తల వంచక, సమాజ ధర్మరక్ష ణకై తన ప్రాణాలనే ఆహుతి చేసిన ఆమె ఆత్మార్పణ మనందరికీ శాశ్వత ప్రేరణ అన్నారు. అమ్మ వాసవి దేవి కృపతో సమాజమంతా శాంతి, సౌభ్రాతృత్వం, సద్గుణాలతో వికసించాలన్నారు. ఆమె త్యాగధన్యురాలు ధర్మజ్యోతి సమాజానికి ఆదర్శమూర్తి అన్నారు. అన్యాయం, అధర్మం ఎదుట తలవంచక, సత్యం సమాజ హితమే పరమ ధ్యేయంగా తన ప్రాణాలనే ఆహుతి చేసిన మహనీ యురాలు అమ్మ వాసవి దేవి అన్నారు. ధర్మం కోసం నిలబడితే ఏ త్యాగమైనా తక్కువే అన్న భావనను ప్రపంచానికి చాటిన శక్తిస్వరూపిణి ఆమె అన్నారు.ఈ ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా

మనమందరం ఆమె చూపిన మార్గాన్ని అనుసరిస్తూసత్యం, న్యాయం, నైతికతలతో కూడిన జీవితం గడపాలని

సంకల్పం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్య క్రమంలో డిఆర్ఓ కె. మాధవి ఎండోమెంట్ సూపరింటెండెంట్ సతీష్ కుమార్, కార్యనిర్వహక అధికారులు కే. గంగాధర్ కే. కార్తీక్ వి విజయదుర్గ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కదలి కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ రన్ పోస్టర్ ను ఆవిష్కరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు





**ప్రజల భాగస్వామ్యంతో ఆరోగ్య, పర్యావరణ అవగాహనకు నాంది**

**రావులపాలెం, పెన్ పవర్ జనవరి 20:**రావులపాలెం పట్టణం లో ప్రముఖ పారిశ్రామికవేత్త చిన్నం తేజ రెడ్డి నేతృత్వంలో నిర్వహించనున్న 'కోనసీమ రన్' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం రావులపాలెం తేజ రెడ్డి కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోనసీమ రన్ ద్వారా యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. కోనసీమ రన్‌లో పాల్గొనదలచిన వారు ఈ రోజు నుంచే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ, 'కోనసీమ రన్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. 'రన్ గ్రీన్ బ్రీత్ క్లీన్' అనే నినాదంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకర జీవనశైలిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 20:**ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం మాస కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున స్వామి వారికి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో పరవశించింది.ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు,వేద పండితులు అవధాని,మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రవణా నక్షత్రం సందర్భంగా జరిగిన ఈ మాస కళ్యాణ మహోత్సవంలో ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరావు పూజా కార్యక్రమం పాల్గొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ కళ్యాణోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి మాస కళ్యాణంలో పాల్గొనడం ద్వారా వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీ ప్రయాణం, ఆరోగ్యం, వ్యాపారం తదితర కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.వెంకట రమణ మూర్తి తెలిపారు.

అలాగే తదుపరి మాస కళ్యాణం ఫిబ్రవరి 16న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. భక్తులు +91 99113 34733 నంబరును సంప్రదించి ఆన్‌లైన్ ద్వారా రూ.750 రుసుము చెల్లించి పూజలో పాల్గొనవచ్చని తెలిపారు. పాల్గొన్న భక్తులకు ప్రసాదాన్ని పోస్టు ద్వారా పంపించడం జరుగుతుందని తెలిపారు.

## దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

- జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎన్ పార్థసారథి



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 20:**దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎన్ పార్థసారథి అన్నారు.

అమలాపురం మండలం ఈదరపల్లి లో ఉన్న హరి మనోవికాస కేంద్రమును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎన్. పార్థసారథి జిల్లా ఫైర్ సర్వీస్ రక్షణ వెల్ఫేర్ సొసైటీ ద్వారా దివ్యాంగుల పిల్లలకు 30 మందికి దుప్పట్లు, టవల్స్ అందించారు. సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఫైర్ ఆఫీసర్ ఎం. రాజా , హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్,, డైరెక్టర్ ఎస్ రాజ్ కుమార్ , ఫైర్ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలకు అంతర్జాతీయ గుర్తింపు



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 20:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందిస్తున్న సంస్థలకు ఇవ్వబడే ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐ ఎస్ ఓ) ఆమోద ముద్రతో కూడిన ధ్రువీకరణ పత్రాన్ని ట్రస్ట్ నిర్వాహకులు అందుకున్నారు.


CERTIFICATE
OF REGISTRATION
This is to certify that
ANNAPURNA CHARITABLE TRUST
RYALI – 533236, MAGIC HOUSE, DR. B. R. AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH, INDIA
has been assessed by Anglia Compliance Group and found to comply with the requirement of
ISO 22000:2018
FOOD SAFETY MANAGEMENT SYSTEM (FSMS)
For the following Activities:
PROVIDING FREE FOOD SERVICES, EDUCATIONAL SUPPORT SERVICES, MEDICAL ASSISTANCE SERVICES, CHARITABLE AND SOCIAL WELFARE ACTIVITIES

| | |
|---|---|
| Certificate Number | : 25-07-2015364 |
| Date of certification | : 19/01/2026 |
| 1st Surveillance on or before | : 19/01/2027 |
| 2nd Surveillance on or before | : 19/01/2028 |
| Certification Valid Until | : 19/01/2029 |

Authorized Signatory
This Certificate remains the property of Anglia Compliance Group, UK. Must be returned on request or if certificate is withdrawn. Validity of this certificate is subject to successful surveillance audits. Member of ACG

పేద ప్రజలకు నిరంతరంగా అన్నదానం, విద్యాదానంతో పాటు ఆధునిక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకనిర్వాహక ట్రస్టీలు డాక్టర్ మోహిత్ సీత అన్నపూర్ణ తెలిపారు.అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలను గుర్తించే యునైటెడ్ కింగ్డమ్‌కు చెందిన యాంగ్లియా కాంప్లియన్స్ గ్రూప్ నుంచి ఈ ఐ ఎస్ ఓ ధ్రువీకరణ పత్రం అందుకున్నట్లు ఆయన స్థానిక విలేకర్లకు వివరించారు.

## వైసీపీ తప్పుడు ఆరోపణలు మానుకోవాలి సూటిగా ప్రశ్నించండి :ఎమ్మెల్యే బండారు





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 20:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానంలో మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.వైసీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలు వెంటనే మానుకోవాలని, స్వామివారి పవిత్ర సన్నిధానాన్ని రాజకీయ దూకుడు, అవాస్తవ ప్రచారాలకు వేదికగా మార్చడం ఎంతవరకు సమంజసమని ఆయన సూటిగా ప్రశ్నించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం, నిరాధార ఆరోపణలు చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని, వాటిని తట్టుకోలేకనే వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు.స్వామివారి సన్నిధానంలో రాజకీయ లబ్ధి కోసం అవస్థలు సృష్టించడం తగదని, ప్రజలు కూడా ఈ విషయాన్ని గమనించాలని ఆయన అన్నారు. భక్తుల విశ్వాసానికి భంగం కలిగించే చర్యలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు,ధర్మకర్త మండల సభ్యులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ లో ఐటీ విభాగంలో విజ్ఞానదాయకంగా ముగిసిన "కోడ్ నుంచి కార్పొరేట్ భద్రతా లోపాల వరకు భద్రతలో ఇంజనీర్ పాత్ర" పై గెస్ట్ లెక్చర్

**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 20:**గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో "కోడ్ నుంచి కార్పొరేట్ భద్రతా లోపాల వరకు భద్రతలో ఇంజనీర్ పాత్ర" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రెండవ సంవత్సరం చదువుతున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు డేటా సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ఈ. రామకృష్ణ చైతన్య, ఇన్ఫర్మేషన్ ప్రొటెక్షన్ మేనేజర్, హాజరై సైబర్ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కోడింగ్ దశలో జరిగే చిన్న నిర్లక్ష్యాలు కూడా కార్పొరేట్ స్థాయిలో భారీ సైబర్ భద్రతా సమస్యలకు దారితీయవచ్చని ఆయన వివరించారు. అందువల్ల ప్రతి ఇంజనీర్ భద్రతాపరమైన బాధ్యతను గుర్తించి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో ఫిషింగ్ దాడులు, సోషల్ ఇంజినీరింగ్, మాల్వేర్, డేటా లీక్‌లు వంటి సైబర్ ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. వీటిని నివారించేందుకు సురక్షిత కోడింగ్ విధానాలు, డేటా రక్షణ చర్యలు, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తనను అనుసరించాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు సూచించారు.ఈ గెస్ట్ లెక్చర్‌కు సుమారు 120 మంది విద్యార్థులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థుల్లో సైబర్ భద్రత పై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని అధ్యాపకులు తెలిపారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడెమిక్స్) డాక్టర్ ఎస్ రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్ మరియు సైన్సెస్) డాక్టర్ ఎ రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి సురేష్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం హెడ్ డాక్టర్ మాకినీడి రాజాబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఐ వీరాంజనేయులు వ్యవహరించారు. కార్యక్రమాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం అధ్యాపకులు సమన్వయం చేయగా, విజయవంతంగా ముగిసింది.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మహిళా కానిస్టేబుల్ జయశాంతికి ఘన సత్కారం

- బిడ్డను ఎత్తుకొని ట్రాఫిక్ నియంత్రణ చొరవ అనిపించిన సేవ



**కాకినాడ రూరల్, పెన్ పవర్, జనవరి 20:**ఇటీవల కాకినాడసామర్లకోట ప్రధాన రహదారిపై గంటల తరబడి నిలిచిపోయిన భారీ ట్రాఫిక్‌ను, తన చిన్న బిడ్డను ఎత్తుకొని స్వయంగా నియంత్రించిన రంగంపేట పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ జయశాంతిని రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ,విధి నిర్వహణలో లేకపోయినా సామాజిక బాధ్యతగా జయశాంతి ట్రాఫిక్‌ను నియంత్రించి, అంబులెన్సులను సురక్షితంగా బయటకు తీసుకురావడం అభినంద నీయమన్నారు. ఆమెకు దంత వైద్య సంరక్షణ అవసరం ఏర్పడితే తమ శ్రీ సత్య దంత వైద్యశాలలో ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.పోలీసు విశ్రాంతి ఉద్యోగి బుద్ధరాజు సత్య నారాయణరాజు మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణ పోలీసుల ముఖ్య బాధ్యత అని, ఆ బాధ్యతను అంకితభావంతో నిర్వహించిన జయశాంతి పోలీస్ శాఖకు వన్నె తెచ్చారని అన్నారు.గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ, ఏపీఐఐసీ కాలనీకి చెందిన జయశాంతి చేసిన సేవ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం పొందడం కాలనీ వాసులకు గర్వకారణమన్నారు.జయశాంతి మాట్లాడుతూ, అంబులెన్సులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో బాధ్యతాయుతమైన కానిస్టేబుల్‌గా ట్రాఫిక్‌ను క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో హోం మంత్రి వంగల వనిత,రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, జిల్లా ఎస్పీ తదితర అధికారులు అభినందించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జయశాంతిని ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో పబ్బినీడి చలపతిరావు, ప్రసాద్ నాయుడు, ఎస్. శ్రీ నగేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి





- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- 37వ జాతీయ రహదారి భద్రత
- మాసోత్సవాల్లో వాక్ థాన్ ర్యాలీ ప్రారంభం

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 20:**37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం కాకినాడ జిల్లాలో రవాణా, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ జెండా ఊపి ప్రారంభించారు.భానుగుడి సెంటర్ నుంచి బోట్ క్లబ్ వరకు సాగిన ఈ ర్యాలీలో ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించక పోవడమేనన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వాడాలని సూచించారు. గత సంవత్సరం హెల్మెట్ ధరించక పోవడం వల్ల తనకు వరుసకు సోదరుడు ప్రమాదంలో మృతి చెందిన ఘటనను ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వీయ నిర్లక్ష్యం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగు తున్నాయని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబం మొత్తం తీవ్రంగా ప్రభావితమవుతుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ, "శిక్షణ, భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన" అనే నినాదంతో ఈ మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, అధిక వేగం ప్రమాదాలకు దారి తీస్తుందని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాల నుంచి తప్పించు కోవచ్చన్నారు.ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ, యువత రహదారి భద్రతపై అవగాహన పెంపొందించి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు.

జిల్లా రవాణా శాఖ అధికారి కె.శ్రధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, ప్రజల సమన్వయంతో నిర్వహించిన ఈ రోడ్ సేఫ్టీ వాక్ థాన్ ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. ఈ తరహా కార్యక్రమాలు కొనసాగితే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ పాటిల్ దేవరాజ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కెవివి సత్యనారాయణ, ఆర్టీవో బీవీ మురళీకృష్ణ, ఆదిత్య విద్యాసంస్థలు, గవర్నమెంట్ ఐటీఐ కళాశాల విద్యార్థులు, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు యాజమాన్యంపై రైతులు అవగాహన పెంచుకోవాలి.

-పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎఓ,నాగం సుధామాధురి.

**కిర్లంపూడి, పెన్ పవర్,జనవరి 20:** ఎరువులు యాజమాన్యంపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి అన్నారు. మంగళవారం కిర్లంపూడి మండలం సోమవారం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి నాగం సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం దమ్ములు చేస్తున్నందున దమ్ములో వేయవలసిన ఎరువులు గురించి రైతులకు వివరించారు. పంట కాలములో తప్పనిసరిగా రెండుసార్లు పోటాస్ ఎరువులు వేసుకోవాలని సూచించారు. పంట పండించే ప్రతి రైతు విధిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. నానో



ఎరువులు,ఎపీఎఫ్ఆర్ పథకాలుపై రైతులకు వివరించడమే కాకుండా, సోమవారం గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లింగేశ్వర్ పలు రైతులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలపై రాయితీలు రైతులకు ఆర్థిక అభివృద్ధికి కృషి



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 20:** మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయంనందు రైతులందరకు పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశం లో మండల వ్యవసాయ అధికారి కె. ధర్మ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులందరూ ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జనసేన నాయకులు పత్తి దత్తుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం లో ప్రవేశపెట్టిన ఈ వివిధ పంటల రాయితీలను ఉపయోగించుకుని ఆదాయాన్ని పెంచుకునే దిశగా ముందుకు వెళుతూ లాభాలు పొందాలని తెలియజేశారు

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ నాయకత్వం లో రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తున్నారని అన్నారు. రైతులకు 14 రకాల ఉద్యాన పంటలపై రాయితీలు ప్రకటించడం మంచి పరిణామన్నారు. పి గన్నవరం నియోజకవర్గం శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ ప్రజా సమస్యలు రైతులు అభివృద్ధికి కృషి చేస్తూన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశం లో పంచాయతీ కార్యదర్శి కె. వీ. వీ. సత్యనారాయణ, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో డ్రగ్స్ వద్దు బ్రో ప్రతిజ్ఞ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20**: జగ్గంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగం వలన వచ్చే అనర్దాలు, నష్టాలు వివరించారు. ఈవ్ టీజింగ్, శక్తి యాప్, 100, 112 కాల్స్, సైబర్ క్రైమ్, మరియు రోడ్ ప్రమాదాల నివారణ, లవ్ ట్రాప్స్ లో పడకూడదని దృశ్య, శ్రవణ విధానం వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినుల చేత డ్రగ్స్ వద్దు బ్రో అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శేఖర్, పీసీ దుర్గా ప్రసాద్, ప్రిన్సిపల్ లలిత కుమారి, వైస్ ప్రిన్సిపల్ క్లారిస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజానికి ఆదర్శరాలు వాసవి కన్యకాపరమేశ్వరి మాత



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 20:**వాసవి కన్యకా పరమేశ్వరి ఆదర్శరాలని నేటి సమాజానికి మాత్రమే కాకుండా రాబోయే తరాలకు కూడా మార్గదర్శకమని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.

స్థానిక బస్టాండు సమీపంలో వేంచేసియున్న ఆలయంలో

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, త్యాగం, ధర్మం, సమానత్వానికి ప్రతీక అయిన

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆదర్శరాలని నేటి సమాజానికి మాత్రమే కాకుండా రాబోయే తరాలకు కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా, సమాజ అభివృద్ధే ధ్యేయంగా

ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ను ఆర్య వైశ్యులు ఘనంగా సత్కరించారు. వైశ్య సంఘ సంఘ సభ్యులు మాట్లాడుతూ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలవరం ప్రాజెక్టు కు పొట్టి శ్రీరాములు పేరు నామకరణం చేయాలనే ప్రతిపాదన తీసుకురావడంపై ఆర్య వైశ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, సుంకర బాలాజీ, దొమ్మేటి సాయికృష్ణ, నాగాబాత్తుల సుబ్బారావు, ఉందుర్తి నాగబాబు, మట్టా వెంకటేశ్వరరావు, వాసవి సంఘ సభ్యులు గోకవరపు శివ, బొండాడ సురేంద్ర, వెదుళ్ళపల్లి కుమార్, అప్పన బాలాజీ, గ్రంధి శ్రీ నివాసరావు, నిట్టాల బాలాజీ, అప్పన శ్యామ్, కాసు బుజ్జి, అంబటి మణికంఠ, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గుర్రపాలెంలో పశువైద్య శిబిరం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** జగ్గంపేట మండలం గుర్రపాలెం గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి జగ్గంపేట ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.తాతయ్య హాజరై పశువులను పరీక్షించి వైద్యం అందించారు. రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి వైద్యాధికారి వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఈ-నారి, సీఆర్పీ శిక్షణ




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** జగ్గంపేట మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఈ-నారి సీఆర్పీల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు జిల్లా నుంచి డీపీఎం అశోక్ భరత్, డీపీఎం రాయ్, ఏపీఎం ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమం నాలుగు రోజుల పాటు నాలుగు బ్యాచ్ లలో ప్రతీ 10 సంఘాలకు ఒక ఈ-నారి మరియు ఒక గ్రామసంఘానికి రెండు సీఆర్పీల చొప్పున ఎంపిక చేసిన సంఘంలో ఉన్న కనీసం 10వ తరగతి చదువుకున్న సభ్యురాలును గుర్తించి గ్రామస్థాయిలో సోషల్ క్యాపిటల్ ను డెవలప్ చేయడం జరుగుతుందన్నారు. వీరికి నెలకు 10 రోజుల వరకు పని ఉంటుందని రోజుకు రూ.300 ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు పాల్గొన్నారు.

# 2029లో తోట నరసింహాన్ని అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలి

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** 2029లో జగ్గంపేట వైసిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి తోట నరసింహాన్ని అధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని వైసీపీ జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా అన్నారు. వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం, తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మంగళవారం గుర్రంపాలెంలో వైసిపి గ్రామ సభను అబ్జర్వర్ గుర్రం మహాలక్ష్మి (అబ్బు) నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని, గ్రామ కమిటీలలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా హాజరై మాట్లాడుతూ ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, బడుగు, బలహీన వర్గాలకు మంచి రోజులు రానున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి 2029లో సీఎం అవ్వడం జరుగుతుందన్నారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసినవారే అసలైన కార్యకర్తలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రపాలెం
గ్రామ సర్పంచ్ చీపురుపల్లి రాఘవ, గుర్రప్పాలెం గ్రామశీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిరెడ్డి వీరబాబు, అడ్డాల సుబ్బారావు,



చీపురుపల్లి సత్యనారాయణ, కొల్లి గంగరాజు, రామిశెట్టి తాతాజీ, ఏలేటి శోభన బాబు, తాతపూడి చంద్రరావు, అడ్డాల శివ, పడాల రాజేష్, అప్పికొండ రాజు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఈనెల 28 వ తేదీన కొపనాతి కృష్ణమ్మ మహా గజమాలయాత్ర పటిష్ఠ చర్యలు



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 20:**అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి ఆలయ నిర్మాత భక్త శిఖామణి కొపనాతి కృష్ణమ్మ కు సమర్పించు 16వ అగ్నికుల క్షత్రియుల అంతర్వేది మహా గజమాలయాత్ర గజమాల కమిటీ పోలీసులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆర్డీవో కొత్త మాధవి సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు గజమాల కమిటీ సభ్యులు పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 28 వ తేదీ కళ్యాణ మహోత్సవం రోజున నిర్వహించే మహా గజమాలయాత్ర నిర్వహణ ఏర్పాట్లపై ఆమె సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ స్వామివారి భక్త శిఖామణి కొపనాతి కృష్ణమ్మ స్వగ్రామం ఓడలరేవు నుండి పేరూరు వై జంక్షన్ మీదుగా అంతర్వేది ఆలయం వరకు జరిగే అగ్నికుల క్షత్రియ మహా గజమాలయాత్రకు తెలుగు రాష్ట్రాల నుండి అగ్నికుల క్షత్రియ నాయకులు వస్తారన్నారు. ఈ గజమాల యాత్రలో హైందవ ధర్మ అగ్నికుల క్షత్రియ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అగ్నికుల క్షత్రియ అంతర్వేది మహా గజమాల యాత్రను విజయవంతం చేయ వలసిందిగా ఆమె సూచించారు. సమయపాలన పాటిస్తూ ఓడలరేవు నుండి ఉదయం 8 గంటలకు గజమాల యాత్ర ర్యాలీ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చేరుకుని కమిటీ సభ్యులు వ్యవస్థాపకులు పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ర్యాలీ గజమాలయాత్ర నిర్వ హించే దారి పొడవున మద్యం షాపులు మూసి వేయాలని, బైకులు సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలు నడుపుతూ సౌండ్ పొల్యూషన్ సృష్టిం చరాదని ,మద్యం సేవించి ర్యాలీలో పాల్గొనరాదని ఆమె స్పష్టం చేశారు. గజమాల సమర్పించిన అనంతరం కమిటీ సభ్య లు తీర్థప్రసాదాలు సేక రించాలన్నారు. ర్యాలీలో ఆయా గ్రామాల పెద్దలు పాల్గొం టారని ఆమె స్పష్టం చేశారు. అంతర్వేది ఆలయ వద్ద రెవెన్యూ అతిథిగృహం వరకు గజమాల ర్యాలీ నిర్వ హించాలని సూచించారు. పూర్తి సమన్వయంతో మహా గజ మాలయాత్రను విజయవంతం చేయాలని ఆమె కమిటీ పెద్దలు పోలీ సులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్, గజ మాల కమిటీ పెద్దలు చింతామహారాజు నాగే శ్వరరావు కొల్లు శ్రీనివాస రావు వెంకట రామరాజు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు

# ఐదుగురు పేకాటరాయలు అరెస్టు

* 13 వేల260 రూపాయలు సొమ్ము స్వాధీనం



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,20:**ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి 13,260 రూపాయలు సొమ్ము స్వాధీనం చేసుకున్నట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గండేపల్లి మండలం పాత సూరంపాలెం గ్రామంలో పేకాట శిబిరం పై దాడి చూసి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి 13వేల 260 రూపాయలు సొమ్ము స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అరెస్టు చేసిన ఐదుగురు పేకాటరాయలను కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు సీఐ వైర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని జగ్గంపేట, గడ్డపల్లి, కిర్లంపూడి మండలాల్లో ఎక్కడైనా కోడిపందాలు, గుండాటలు, పేకాటలు, బొమ్మ బొరుసు, ఎత్తులాట కోత బంతి వంటి దూద క్రీడలకు ఎవరైనా పాల్పడిన యెడల కఠిన శిక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేయడల 9 4 9 4 9 33233, 94407 96529, 944079 65 08 నెంబర్లకు గాని 100, 112 నంబర్లకు గాని సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

# కలెక్టర్‌కు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకం అందజేత

**డాక్టర్ మహేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బుల్లి రాజు**



**రామచంద్రపురం, పెన్ పవర్, జనవరి 20:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ ను సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత కె.బుల్లి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను వివరిస్తున్న పుస్తకాన్ని కలెక్టర్‌కు బహూకరించారు. డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటం యువతకు మార్గదర్శకమని మీ బుల్లి రాజు తెలిపారు. కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు నేటి పాలనలో ఎంతో ప్రాసంగికమని పేర్కొన్నారు. ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.

# మంచుకురిసే వేళలో..







## జగ్గంపేటను కమ్మేసిన పొగమంచు

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** జగ్గంపేటలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9గంటల వరకు పొగమంచు కమ్మేసింది. జగ్గంపేట మండల గ్రామాలను పొగమంచు దుప్పటి కప్పేసింది. తెల్లవారుజామునే పనులకు వెళ్లే కూలీలు పొగమంచు దెబ్బకు ఎక్కడివారు అక్కడే ఉండిపోయారు. రోడ్డుపై వెళ్లేందుకు ముందు రోడ్డు కూడా కనిపించనంత రీతిలో పొగమంచు పట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హెడ్ లైట్ల వెలుతురులో నెమ్మదిగా తమ ప్రయాణాలు సాగించారు. శీతాకాలం ఆరంభం నుంచి కూడా ఇంత మేర పొగమంచు ఎప్పుడు పట్టలేదని శీతాకాలం ముగిసే సమయంలో తీవ్రంగా పొగమంచు కురవడం ఇదేనని పలువురు చర్చించుకున్నారు. వృద్ధులు, చంటిపిల్లలను ఇంట్లో నుంచి బయటకు వెళ్లనివ్వలేదు. బుధవారం కూడా పొగ మంచు ఈ విధంగానే ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఉదయం 10 గంటల వరకు వాహనాలు నెమ్మదిగా నడపడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దీంతో ప్రజలు తెల్లవారుజామున ప్రయాణాలు మానుకొని ఇళ్లల్లోనే ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నిరుపేద కుటుంబాలకు తన వంతు సహకారం.



**-ముదునూరి మురళీకృష్ణంరాజు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 20:** నిరుపేద కుటుంబాలకు తన వంతు సహకారం అందించడమే తన లక్ష్యమని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.
ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మడికి రమణ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయము తెలుసుకున్న మురళీకృష్ణంరాజు మంగళవారం మడికి రమణను పలకరించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడమే కాకుండా వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు,కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,తూపాటి బాబ్జి,యాళ్ల ఏసు,జువ్వల ముసలయ్య,రాపా అప్పన ,దడాల నాగభూషణం, భాస్కర్,బత్తిన అబ్బులు, గుబ్బల కుమార్,కూలకపూడి బుల్లబ్బాయి,దడాల అప్పారావు,కుడుముల శ్రీను,నానిపల్లి వెంకన్న,మడికి హరి,మడికి రమణ కుటుంబ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# సర్వే స్పష్టంగా ఉండాలి -ఎంపీడీవో సత్య హరికృష్ణ రెడ్డి

**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 20:**గ్రామాలలోని ఫ్యామిలీ సర్వే నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా స్పష్టంగా ఉండాలని స్థానిక ఎంపీడీవో సత్యారికృష్ణ రెడ్డి అన్నారు. మండల పరిధి సింగారం పాలెం గ్రామంలో నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సర్వే నిర్వహించడం జరుగుతుందని కనుక గ్రామంలో ప్రతి గృహంలో ఎంతమంది ఉండేది ఏం చేస్తున్నది ఏమి చదువుకున్నది స్పష్టతగా క్షుణ్ణంగా సర్వే నిర్వహించే విధంగా బాధ్యతగా వ్యవహరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గతంలో పల్సర్ సర్వే పేరిట ప్రతి గృహంలో సర్వే నిర్వహించే వారిని అదేవిధంగా ఈ సర్వే కూడా నిర్వహించాలన్నారు. ఈ సర్వే ద్వారా వారి వారి భవిష్యత్ ప్రణాళికలు ప్రభుత్వం ద్వారా నిర్దేశించే పరిస్థితి ఉందని గనుక తప్పనిసరిగా సర్వే నిర్వహించేటప్పుడు ఎటువంటి లోపాలు



లేకుండా సర్వేకు ఎంపిక చేసిన సిబ్బంది పరిపూర్ణంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా సర్వే చేస్తున్న గృహాలకు దగ్గరుండి పరిశీలన నిర్వహించారు. ఈయనతో పాటు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# కిర్లంపూడిలో భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 20:** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు సోమయాజుల సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి, శ్రీచక్రానికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన,సాయంత్రం లలిత సహస్రనామ పారాయణం, దీపోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించారు, ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంపట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం తోపాటు చుట్టు ప్రక్కల పలు గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం కమిటీ వారు భక్తుల సహకారంతో ఏర్పాటుచేసిన అల్పాహార విందు అందజేశారు.

# రామవరంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేయండి



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో సగర కాలనీలోని రామకోవిల శిథిలావస్థలో ఉండడంతో అక్కడ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని మంగళవారం రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావుతో సగర సంఘ పెద్దలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారి భాగస్వామ్యంతో శ్రీవారి ట్రస్టు ద్వారా వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామ పెద్దలందరూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధన్యవాదాలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు (కొండబాబు) పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు హాజరై అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 20:** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదర్శంగా ఆయన్ను తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, అడబాల వీరబాబు, సత్తి సోమరాజు, డ్రిల్ మాస్టారు, రామకుర్తి శ్రీమన్నారాయణ, వీరవల్లి పోసిబాబు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ఆల్ ఇండియా వీవర్స్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానం

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 20 :** ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన కాకినాడ నగరంలో నిర్వహించనున్న జాతీయ కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం, ఆత్మీయ సమావేశానికి ఆహ్వానం అందినట్లు కట్టమూరు వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జీవీవీ వీర్రాజు తెలిపారు. ఈ మేరకు పెద్దాపురం పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్టా రాజబాబు తనకు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్తు కార్యాచరణ, తదితర అంశాలను ఈ ఆత్మీయ సమావేశంలో చర్చించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి గ్రామం నుంచి సంఘ సభ్యులు అందరూ వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగు వీరభద్రరావు, గుడిమెట్ల వీర్రాజు, మంచింశెట్టి నటరాజ్, పోతాబత్తుల పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం





**కూర్మన్న పాలెం :పెన్ పవర్ ,జనవరి 20 :** జీవీయంసి 87వ వార్డు పరిధి సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న నాలుగు ఎకరాల 50 సెంట్లు స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు జరుగుతున్న పనులను రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం పరిశీలించారు . ఈ సందర్భంగా ముఖ్యంగా మాట్లాడుతూ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు చుట్టూ ప్రహరీ నిర్మాణం పనులు జరుగుతున్నాయని పనుల పట్ల నాణ్యత తగ్గకుండా చూడాలని మరో రెండు నెలల్లో ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శృంగవరపుకోట మండలంలో అక్రమ చెట్ల నరికివేత

అధికారుల నిర్లక్ష్యమే కారణమా?



**శృంగవరపుకోట, పెన్ పవర్, జనవరి 20 :** స్థానిక శృంగవరపుకోట మండలంలోని ధర్మవరం, చామలాపల్లి గ్రామాల్లో రెండు రోజులుగా ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్లను యధేచ్ఛగా నరికివేసి రవాణా చేస్తున్న ఘటనలు వెలుగుచూశాయి. ఈ అక్రమ చర్యలపై సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చామలాపల్లి నుంచి ఆలుగుబిల్లి వెళ్లే రహదారి పక్కన బండల్లో ఏళ్ల తరబడి పెరిగిన మూడు కాగు చెట్లు, ఒక విలువైన టేకు చెట్టును చామలాపల్లి గ్రామానికి చెందిన తొత్తడి చిన అప్పారావు నరికించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అలాగే ధర్మవరం గ్రామ పరిధిలో రహదారి పక్కన ఉన్న బలమైన తుమ్మ చెట్లను సప్ప రవి, కిల్లో అప్పలనాయుడు నరికి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. ఘటనా స్థలంలో వేములపల్లి గ్రామానికి చెందిన లగుడు వెంకట్రావు పేరుపై ఉన్న ఏపీ 39 యూవీ 6185 నెంబరు గల ట్రాక్టర్లో కలపను లోడుచేస్తుండటం కనిపించడం పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేస్తోంది.

ముఖ్యంగా ట్రాక్టర్కు సరైన నెంబరు ప్లేట్ లేకుండా చిరిగిపోయిన స్టిక్కర్ మాత్రమే ఉండటం రవాణా, రెవెన్యూ శాఖల పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపుతోంది. వాల్టా చట్టం ప్రకారం ప్రైవేటు భూముల్లో ఉన్న చెట్లను కూడా తొలగించాలంటే రెవెన్యూ శాఖ అనుమతి తప్పనిసరి. అలాంటిది ప్రభుత్వ లేదా పంచాయితీ స్థలాల్లో చెట్లను నరికి అక్రమంగా రవాణా చేయడం తీవ్రమైన నేరమని పర్యావరణవేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ స్పష్టం చేశారు. ఇది కేవలం పర్యావరణ నాశనమే కాకుండా భవిష్యత్ తరాలకు ముప్పుగా మారుతుందని ఆయన హెచ్చరించారు. ప్రధాన రహదారుల వెంట చెట్లు తొలగితే రహదారి భద్రత, వాతావరణ సమతుల్యతపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. అయినప్పటికీ రెవెన్యూ, రహదార్లుభవనాల శాఖ అధికారులు ఇప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖలు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమ కలప రవాణాపై కఠిన నియంత్రణలు అమలు చేయాలని స్థానికులు, పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థుల కోసం పర్యావరణ దినోత్సవాలు కాలమానిని





ప్రతి ఒక్కరూ ఇంటి దగ్గర ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలి.

**అనకాపల్లి పెన్ పవర్ జనవరి 20:** విద్యార్థుల కోసం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ రూపొందించిన పర్యావరణ దినోత్సవాల కాలమానిని (క్యాలెండర్) 2026 ఆవిష్కరించడం ఆనందదాయకం అని అనకాపల్లి జిల్లా ఉద్యానవనాల శాఖ అధికారి ఎం. రాజశేఖరం అన్నారు. మంగళవారం ఉదయం అనకాపల్లి ఉద్యానవన శాఖ కార్యాలయంలో ఆయన క్యాలెండరు విడుదల చేసిన తర్వాత నగరం లోని మిద్దె తోటల రైతులకు వంజంగి వంకాయ, దేశీయ టమాటా, బంతి, బాపట్ల మిర్చి తదితర మొక్కలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఈ కాలమానిని వినియోగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని కోరారు. ప్రతి ఒక్కరూ ఇంటి దగ్గర ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలి అని కోరారు. మిద్దె తోటల పెంపకం దారులకు తాము అవసరం అయిన శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు జాతి మొక్కలు అధికంగా పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మేంగో మేన్ అప్పాజీ, సిఫా సిఇఒ డాక్టర్ శశిప్రభ, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ సంస్థ అనకాపల్లి హెచ్ ఆర్ డి ఐ కృష్ణ కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, అనకాపల్లి మిద్దె తోటల పెంపకం దారులు పాల్గొని మాట్లాడారు.

## వైభవంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 20:** లోక కళ్యాణం కోసం, అహింసా సిద్ధాంతాన్ని చాటిచెప్పేందుకు ఆత్మార్పణం గావించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్ లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ ఘట్టాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని 'వాసవి మాతా కీ జై' అనే నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు. లోక శాంతి కోరుతూ అర్చక స్వాముల వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ శాంతి హోమం, మూలవిరాట్ కు పంచామృత అభిషేకం, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధులగుండా అమ్మవారి చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా, ఆత్మగౌరవం కోసం, శాంతి స్థాపన కోసం వాసవి మాత 102 గోత్రాల దంపతులతో కలిసి అగ్ని ప్రవేశం చేయడం చరిత్రలో నిలిచిపోయే మహోన్నత ఘట్టమని, ఆమె చూపిన అహింసా మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని పలువురు పేర్కొన్నారు.

## ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.

**ఆదివాసీ ప్రత్యక డీఎస్సీ నోటిపికేషన్ విడుదల చేయాలి.**

**ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్**

**అరకులోయ పెన్ పవర్ 20:** ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో పాడేరు ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్ సత్యనారాయణ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మపుడాల్ మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని గౌరవ ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో హామీ ఇవ్వడం జరిగిందని హామీ అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ఆదివాసి నిరుద్యోగులు గత మెగా డీఎస్సీలో సుమారు 5 వేల మందికి ఆదివాసీ అభ్యర్థులు తీవ్ర నష్టం జరిగిందని దీని ఫలితంగా ఆదివాసి ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి తీవ్ర నిరాశకు గురియ్యారని ఆదివాసి ప్రాంతంలో ఐటీడీఏ ల పరిధిలో ప్రాజెక్ట్ అధికారి పర్యవేక్షణలో ఆదివాసీ ప్రత్యక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసి ప్రాంతంలోఆదివాసి అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం చాలా బాధాకరం ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ నిలబెట్టుకుని ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ నియామక చట్టం చేసి ఆదివాసి ప్రాంతంలో ప్రత్యక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 5 వ షెడ్యూల్ ఆదివాసీ ప్రాంతంలో సర్వ హక్కులు,అధికారాలు ఆదివాసులకు ఉన్నాయని ఉద్యోగ నియామకాల మాత్రం గిరిజనేతరులకు ఇవ్వడం ఆదివాసుల హక్కులు చట్టాలు కాలరాయడమే అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని 100 శాతం రిజర్వేషన్లు కల్పించి డీఎస్సీ ప్రకటించాలని ఆదివాసీ ప్రత్యక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయా నియమాలు చేపట్టాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకులు డిపి శంకర్, రాము, ప్రశాంత్, ఎస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు బోండా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని గెలుచుకున్న బైకుల బహుకరణ



**గండేపల్లి, పెన్ పవర్ జనవరి, 20 :** గండేపల్లి మండలం గండేపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని కోర్పు సాయి తేజ ఆధ్వర్యంలో కర్రీ సోము నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో గెలుచుకున్న ఆరుగురు విజేతలకు 6 బుల్లెట్ బైక్లను లక్కీ డ్రాలో పల్సర్ బైక్ ను పొందిన గండేపల్లికి చెందిన కట్టిమేను శ్రీనివాస్ వారు గెలుచుకున్న బైకులను జగ్గంపేటలో బైక్ షో రూమ్ నందు వారికి కాకినాడ పార్లమెంటరీ సెక్రెటరీ కోర్పు సాయి తేజ గండేపల్లి మండలం జనసేన ఐటి కోఆర్డినేటర్ కర్రీ సోము, డాక్టర్ ఆర్ఎంపీ పెద్దిరాజు మరియు యూత్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 25న సూర్యారావుపేటలో దొమ్మేటి విగ్రహావిష్కరణ





**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 20;** మండల పరిధి సూర్యారావుపేటలో ప్రముఖ సామాజిక కార్యకర్త, విద్యావేత్త, శెట్టిబలిజల కోసం ముందుండి పోరాడిన నాయకుడు దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహావిష్కరణ ఈనెల 25న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుల చేతుల మీదుగా నూతన విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని సంఘ నేతలు మాజీ సర్పంచ్, కాలా సాయిబాబు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు, కాలా జయరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు,కాలా ప్రసాద్ మంగళవారం తెలిపారు. అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొమ్మేటి వెంకట రెడ్డి (1853–1928) మధ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, వ్యాపారి, విద్యావేత్త, కుల నాయకుడు అన్నారు. ఆయన ఈడిగ, ఈంద్ర కులాన్ని 'శెట్టిబలిజ'గా గుర్తించేందుకు బ్రిటిష్ వారితో పోరాటం చేసి సాధించారన్నారు. అలాగే ఆయన కృషిలో భాగంగా విద్య, సామాజిక సంస్కరణలలోను కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలం, బోడసకుర్రులో ఆయన నిర్మించిన చారిత్రక భవనం (మెడ) ప్రసిద్ధి చెందిందన్నారు. ఆయన 1853 మార్చి 23న తూర్పుగోదావరి జిల్లా, బోడసకుర్రులో జన్మించారని, అమలాపురంలోని ఉన్నత పాఠశాలలో చదువుకున్నారన్నారు. 1920లో కుల సమావేశాన్ని నిర్వహించి, ఈడిగ/ఈంద్ర కులాన్ని శెట్టిబలిజగా పిలవాలని తీర్మానించారన్నారు. ఇది సామాజిక గుర్తింపులో ముఖ్యమైన మార్పుగా వారు పేర్కొన్నారు. గాంధీజీ కంటే ముందే వయోజన విద్యను ప్రారంభించి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆయన పేరుతో పేరూరులో ఒక ఉన్నత పాఠశాల కూడా ఉందని, అలాంటి మహోన్నతమైన వ్యక్తి విగ్రహాన్ని సూర్యారావుపేటలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని వారితో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 120 బంతుల్లో 74 డాట్ బాల్స్.. RCB జట్టులో
# అదరగొడుతున్న లేడీ హేజల్ వుడ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో జోష్ హేజల్ వుడ్ ఎలాంటి బౌలింగ్ తో ఆకట్టుకున్నాడో తెలిసిందే. పిచ్ తో సంబంధం లేకుండా ఎలాంటి స్టార్ బ్యాటర్ అయినా ఈ ఆసీస్ బౌలర్ కంట్రోల్ చేయగలడు. స్వింగ్, బౌన్స్ తో పాటు లైన్ అండ్ లెంగ్త్ తో దడ పుట్టే బంతులను వేస్తాడు. గత సీజన్ ఐపీఎల్ లో హేజల్ వుడ్ పవర్ ప్లే బౌలింగ్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. బ్యాటర్లు రెచ్చిపోయే పవర్ ప్లే లో.. హేజాల్ వుడ్ తన వైవిధ్యమైన బంతులతో డాట్ బాల్స్ వేసేవాడు. డాట్ బాల్స్ వేయడంలో ఈ ఆసీస్ పేసర్ తనకు తానే సాటి. మహిళా ప్రీమియర్ లీగ్ లో కూడా ఒక పేసర్ హేజాల్ వుడ్ ను గుర్తు చేస్తుంది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అమ్మాయిలు రప్ఫాడిస్తున్నారు. ఆడిన ఐదు మ్యాచ్ల్లోనూ గెలిచి అందరికంటే ముందే ప్లేఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకున్నారు. ఈ సీజన్ లో ఆర్సీబీ విజయాల్లో ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ లారెన్ బెల్ తన బౌలింగ్ తో విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చింది. ఆడిన మ్యాచ్ ల్లో పొదుపుగా బౌలింగ్ చేసింది. 5 మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొట్టిన బెల్.. ఓవరాల్ గా 120 బంతుల్లో ఏకంగా 74 డాట్ బాల్స్ వేసి ఆశ్చర్యపరిచింది. ఆడిన 5 మ్యాచ్ ల్లో నాలుగు ఓవర్ల కోటా వేసిన ఈ ఇంగ్లాండ్ పేసర్ ఒక్క మ్యాచ్ లో కూడా 30 పరుగులు ఇవ్వకపోవడం విశేషం.

తొలి మ్యాచ్ ల్లో నాలుగు ఓవర్లలో కేవలం 14 పరుగులే ఇచ్చి ఒక వికెట్ పడగొట్టింది. రెండు మ్యాచ్ లో నాలుగు ఓవర్లలో 16 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీసుకుంది. మూడో మ్యాచ్ ల్లో 29 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు.. నాలుగో మ్యాచ్ లో 26 పరుగులు ఇచ్చి మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకుంది. తాజాగా సోమవారం (జనవరి 19) గుజరాత్ జెయింట్స్ పై నాలుగు ఓవర్లలో 24 పరుగులు ఇచ్చి వికెట్ తీసుకుంది. పవర్ ప్లే లో లారెన్ బెల్ ప్లేయర్లను కట్టడి చేయడంతో ఆర్సీబీ జట్టుకు పట్టు లభిస్తోంది. బెల్ బౌలింగ్ ను పొగుడుతూ ఫ్యాన్స్ లారెన్ బెల్ నుఆర్సీబీ మెన్స్ జట్టులోని జోష్ హేజాల్ వుడ్ తో పోలుస్తున్నారు. ఆర్సీబీ మహిళా జట్టులో కూడా ఒక హేజల్ వుడ్ ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ప్లే ఆఫ్స్ కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు:**

సోమవారం (జనవరి 19) జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ 61 రన్స్ తేడాతో గుజరాత్ జెయింట్స్ను ఓడించింది. మొదట బ్యాటింగ్కు దిగిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 178/6 స్కోరు చేసింది. యంగ్ సెన్సేషన్ గౌతమి నాయక్ (55 బాల్స్లో 7 ఫోర్లు, 1 సిక్స్తో 73) మెరుపు ఇన్నింగ్స్తో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. రిచా ఘోశ్ (27), కెప్టెన్ స్మృతి మంధాన (26) కూడా రాణించారు. గుజరాత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, గార్డ్నర్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేజింగ్లో గుజరాత్ 20 ఓవర్లలో 117/8 స్కోరు మాత్రమే చేసి ఓడింది. కెప్టెన్ యాష్లే గార్డ్నర్ (43 బాల్స్లో 5 ఫోర్లు, 1 సిక్స్తో 54) తప్ప మిగతా బ్యాటర్లు ఫెయిలయ్యారు. సయాలీ సత్ఘారే (3/21) మూడు వికెట్లతో దెబ్బకొట్టింది. గౌతమి నాయక్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

# కిషాన్ ఇన్.. అర్షదీప్ ఔట్: తొలి టీ20కి ఆసక్తికరంగా టీమిండియా ప్లేయింగ్ 11




**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ చేజార్చుకున్న టీమిండియా.. టీ20 సిరీస్ కోసం సిద్ధమవుతోంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20 బుధవారం (జనవరి 21) నాగ్‌పూర్ వేదికగా విదర్భ క్రికెట్ అసోసియేషన్ లో జరగనుంది. వరల్డ్ కప్ స్వదేశంలో జరగనుండడంతో ఈ 5 టీ20 మ్యాచ్ లను ఇండియా ప్రాక్టీస్ గా ఉపయోగించుకోవాలని చూస్తుంది. సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలోని టీమిండియా అన్ని విభాగాల్లో పటిష్టంగా కనిపిస్తుంది. మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానుంది. తొలి టీ20 మ్యాచ్ లో ఇండియా ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నారు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ మూడో స్థానంలో ఆడే అవకాశం ఉంది. వరల్డ్ కప్ కు కిషాన్ సెలక్ట్ అయ్యాడు. మరోవైపు శ్రేయాస్ కేవలం న్యూజిలాండ్ టీ20 సిరీస్ కు మాత్రమే ఎంపికయ్యాడు. ఈ కారణంగా గాయపడిన తిలక్ వర్మ స్థానంలో జట్టులో వచ్చిన శ్రేయాస్ అయ్యర్ కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశాలు లేవు. వరల్డ్ కప్ స్క్వాడ్ లో ఉన్న కిషాన్ కు ఛాన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ బ్యాటింగ్ కు వస్తాడు. ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య స్థానానికి ఎలాంటి ఢోఖా లేదు.ఆరో స్థానంలో రింకూ సింగ్ లేదా శివమ్ దూబేలలో ఒకరు జట్టులోకి రానున్నారు. దూబే ఆల్ రౌండర్ కావడంతో ఛాన్స్ లభించే అవకాశం ఉంది. ఏడో స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ స్థానం పక్కా. ఎనిమిదో స్థానంలో హర్షిత్ రానాకు ఛాన్స్ దక్కొచ్చు. ఇటీవలే న్యూజిలాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో హర్షిత్ బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో జట్టు యాజమాన్యం రానా వైపే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి స్థానాలు కన్ఫర్మ్ అయిపోయాయి. ఫాస్ట్ బౌలర్ గా జస్ప్రీత్ బుమ్రా జట్టులో కొనసాగుతాడు. తొలి టీ20కి రింకూ సింగ్, అర్షదీప్ సింగ్, ఇషాన్ కిషాన్,రవి బిష్ణోయ్ బెంచ్ కు పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

**న్యూజిలాండ్ తో తొలి టీ20కి ఇండియా ప్లేయింగ్ 11 (అంచనా)**

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషాన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్

# ఇండియాలో వరల్డ్ కప్ ఆడం.. ఐసీసీ ఒత్తిడికి ఆలోచన మార్చుకోము: బంగ్లాదేశ్ స్పోర్ట్స్ అడ్వైజర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2026 ఐసీసీ టీ20 వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ ఆడే సూచనలు కనిపించడం లేదు. భద్రతా కారణాలు చూపిస్తూ ఇండియాలో అడుగు పెట్టమని ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐసీసీకి చాలా సార్లు చెప్పింది. అయితే ఐసీసీ బంగ్లాదేశ్ కు మరోసారి ఆలోచించుకోమని అవకాశం ఇచ్చింది. బుధవారం (జనవరి 21) లోపు తమ సమాధానాన్ని చెప్పాల్సిందిగా డెడ్ లైన్ విధించింది. ఈ డెడ్ లైన్ విధించిన మాత్రానా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ మంగళవారం (జనవరి 20) ఖరాఖండిగా చెప్పారు. ఒకవేళ ఇండియా రావడానికి బంగ్లాదేశ్ నిరాకరిస్తే టోర్నమెంట్ నుంచి తొలగించబడుతుంది. బంగ్లాదేశ్ స్థానంలో మరో జట్టు వరల్డ్ కప్ ఆడుతుంది. ర్యాంకింగ్స్ ప్రకారం స్కాట్లాండ్ జట్టు బంగ్లాదేశ్ స్థానంలో ఆడనుంది. భద్రతా సమస్యల వల్లే ఇండియాలో పర్యటించేందుకు తాము వెనకడుగు వేస్తున్నామని బంగ్లాదేశ్ బోర్డు ఇప్పటికే చాలాసార్లు తమ నిర్ణయాన్ని వెల్లడించింది. సాధ్యమైన పరిష్కారం

వరల్డ్ కప్ లో తమ స్థానాన్ని వేరే జట్టుతో రీప్లేస్ చేస్తారనే బెదిరింపు ఉన్నప్పటికీ బంగ్లాదేశ్ జట్టు ఇండియాకు వచ్చి క్రికెట్ ఆడమని నజ్రుల్ స్పష్టంగా చెప్పారు. నజ్రుల్ విలేకరులతో మాట్లాడుతూ.."భారత క్రికెట్ బోర్డు ఒత్తిడికి ఐసీసీకి తలొంచి మాపై ఒత్తిడి తీసుకు రావడానికి ప్రయత్నిస్తుంది. షరతులు విధించడం ద్వారా మాపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తే మేము ఆ షరతులను అంగీకరించము". అని నజ్రుల్ అన్నారు. ఐసీసీ విధించిన గడువుకు ఇంకా ఒక్క రోజు మాత్రమే ఉండడంతో నజ్రుల్ తమ నిర్ణయాన్ని ఖరాఖండిగా చెప్పుకొచ్చాడు. కోసం మరోసారి ఐసీసీతో చర్చలు జరుపుతామని తెలిపింది. ఒక పక్క ఐసీసీ బంగ్లాదేశ్ భద్రతకు హామీ ఇచ్చినా ఆ దేశ క్రికెట్ బోర్డు ఇండియా రావడానికి సిద్ధంగా లేదు.టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ప్రకారం ఇండియాలో బంగ్లాదేశ్ మొత్తం నాలుగు లీగ్ మ్యాచ్లు ఆడనుంది. మూడు కోల్‌కతాలో ఒకటి ముంబైలో జరగనుంది. ఫిబ్రవరి 7న వెస్టిండీస్, ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్ తో కోల్‌కతాలో మ్యాచ్ లు ఆడనుంది. ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్ తో మ్యాచ్ ఆడాల్సి ఉంది.

# నాకు ఎలాంటి లిమిట్స్ లేవు.. ఐటెం సాంగ్స్ కు రెడీ!





సోషల్ మీడియా వాడకం పెరిగిన తర్వాత ఎవరికి నచ్చింది వాళ్లు రాసేసుకుంటున్నారు. ఎదుటి వారు రాసిన దాంట్లో ఎంత నిజముందనేది కూడా పట్టించుకోకుండా ఆ వార్తలను ప్రచారం చేస్తుంటారు మరికొందరు. ఇలానే రూమర్లు మొదలవుతాయి. అయితే ఈ రూమర్లు పబ్లిక్ లైఫ్ లో ఉండే సెలబ్రిటీలపై ఎక్కువగా వస్తుంటాయనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

**మైసా షూటింగ్ లో రష్మిక బిజీ**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాపై కూడా ఇలాంటి వార్తలెన్నో వచ్చాయి. ఛలో సినిమాతో టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమైన రష్మిక చాలా తక్కువ టైమ్ లోనే అగ్ర హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్ గా ఎదిగారు. గతేడాది కుబేర, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలతో ప్రేక్షకుల్ని విపరీతంగా మెప్పించిన రష్మిక ప్రస్తుతం మైసా అనే సినిమాతో బిజీగా ఉన్నారు.

**అప్పట్నుంచి ఒకేలా పని చేస్తున్నా**

అయితే రష్మిక ఎంత బిజీగా ఉన్నా ఫ్యాన్స్ తో మాత్రం రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటారు. రీసెంట్ గా ఓ చిట్ చాట్ లో ఫ్యాన్స్ ప్రశ్నలకు సమాధానాలిస్తూ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్పారు రష్మిక. తాను 2016 నుంచి ఇప్పటివరకు ఒకేలా పని చేస్తున్నానని, అన్ని భాషల్లో, అన్ని రకాల జానర్ల సినిమాల్లోనూ యాక్ట్ చేయాలనేదే తన కోరిక అని రష్మిక చెప్పుకొచ్చారు.

**డబ్బు కోసమే రూమర్లు క్రియేట్ చేస్తారు**

తనకు భాష పరంగా ఎలాంటి లిమిట్స్ లేవని, తాను నటినని, నటి పని ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడమేనని, ఒక్కొక్కరికి ఒక్కో తరహా సినిమాలు నచ్చుతుంటాయని, అందుకే అందరినీ మెప్పించడానికి డిఫరెంట్ డిఫరెంట్ సినిమాలు చేయడానికి ట్రై చేస్తుంటానని ఆమె చెప్పారు. ఇక నెగిటివిటీ గురించి మాట్లాడుతూ, కొందరు కావాలని వ్యూస్ తో వచ్చే డబ్బు కోసం రూమర్లు క్రియేట్ చేస్తారని, మొదట్లో అవి విని చాలా బాధ పడ్డానని, తర్వాత వాటిని ఫేస్ చేయాలో నేర్చుకున్నానని, లైఫ్ లో జరిగిన ప్రతీ విషయం నుంచి ఏదొకటి నేర్చుకుంటూ ముందుకెళ్తున్నట్టు రష్మిక చెప్పారు.

**నేనేమీ హీరోని కాదు**

ఇండస్ట్రీలో అందరికంటే ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకునే హీరోయిన్ తానేనని వస్తున్న వార్తలపై కూడా రష్మిక రియాక్ట్ అయ్యారు. అందరూ అంటున్నట్టు, అనుకుంటున్నట్టు ఆ వార్త నిజమైతే బావుంటుందని, తాను కూడా దాని కోసమే వెయిట్ చేస్తున్నానని, ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకోవడానికి తానేమీ హీరోని కాదని చెప్పిన రష్మిక, ఐటెం సాంగ్స్ చేయడానికి కూడా తాను సిద్దమేనని, కానీ ఆ సినిమాలో లీడ్ రోల్ కూడా తానే చేయాలని అప్పుడే స్పెషల్ సాంగ్స్ చేస్తానని రష్మిక చెప్పారు. కాకపోతే ఓ ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను లీడ్ రోల్ కాకపోయినా సరే వారి సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేయడానికి రెడీ అని, కానీ ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం తాను చెప్పనని రష్మిక వెల్లడించారు.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965